## 1. జ్ఞానులు ఆరాధించ

ప: జ్ఞానులు ఆరాధింప వెళ్ళిరి తూర్పు దేశము నుండి
యేసును కనుగొని కన్నుల పండుగ చేసిరి

అ.ప.: హల్లెలూయా....

1. తూర్పు దేశములో కనబడిన వింత తారను చూచి
సుదీర్ఘ ప్రయాణం చేసిరి యూదుల రాజుకై
అన్వేషించగా బెత్లెహేము పురములో -
యేసును కనుగొంటిరి

2. బంగారు సాంబ్రాని బోళము యేసుకు సమర్పించిరి
కృతజ్ఞత స్వేచ్ఛార్పణలతో యేసుక్రీస్తును
స్తుతింతువా నేడు క్రిస్మస్‌లో యేసును ఘనపరతువా

3. యేసును మ్రొక్కిన జ్ఞానులు నూతన మార్గానావెళ్ళిరి
నీ జీవిత యాత్ర యేసు మార్గములో
నడిచెదవా నేడు ఈ క్రిస్మస్‌లో క్రొత్తగా నడిచెదవా

## 2. లోక రక్షకుడు

ప: లోక రక్షకుడు పుట్టియున్నాడు బెత్లెహేము నిన్ను పిలుస్తుంది
త్వరపడండి రారండి -
పరుగిడి చేరండి యేసును కొలవండి

అ.ప.: ఆహా ఎంతో ఆనందం - ఆహా ఎంతో సంతోషం
మనకై యేసు పుట్టియున్నాడు

1. బెత్లెహేము స్వల్ప గ్రామమైనను
రొట్టెల ఇల్లుగా చేసెను దేవుడు
బాలునిగా పుట్టిన యేసయ్య ॥2॥
మనకు జీవాహారమాయేను

2. బెత్లెహేము గొర్రెల కాపరులకు దూత తెల్పెను ఈ శుభవార్తను
ఆనందంతో యేసును చూడవెళ్ళి -
పాడి కొనియాడి కీర్తించి స్తుతించిరి

3. బెత్లెహేము గొర్రెల కాపరులకు దేవుడిచ్చెను కొత్త పరిచర్యను
నశించే ఆత్మలకు ఈ వార్తను చాటిరి
సంతోషముతో ప్రతి-చోటను

## 3. సర్వోన్నతమైన

సర్వోన్నతమైన స్థలములలో దేవునికే మహిమ
ఆయన కిష్టులైన వారికి సమాధానమని
హోసన్న హల్లెలూయా ॥2॥
పరలోక దూతలు దేవుని స్తోత్రములు చేసిరి
హోసన్న హల్లెలూయా ॥3॥ ॥సర్వోన్న॥

1. దావీదు పట్టణమందు రక్షకుడు మన కొరకు పుట్టెను
గొర్రెల కాపరులు స్తోత్రించిరి పశులశాలలో ॥2॥
నీ పాపపు బ్రతుకులో యేసు జన్మిస్తే - అదే నిజ క్రిస్మస్ ॥హోసన్న॥

2. యెరుషలేము దేవాలయమునకు మరియ దంపతులు వెళ్లగా
ఆత్మవశుడైన సుమెయోను స్తుతియించగా
పరిశుద్ధాత్మతో పాడి స్తుతియించి ఆరాధించెదం ఈ క్రిస్మస్

3. నిత్యము మందిరములో పట్టుదలతో ప్రార్థించె అన్నా
నిత్యానందంతో కొనియాడెను - బాలయేసుని
ఈ నిరీక్షణతో - స్తుతియించవా - సాగిలపడి యేసుని

4. ఆయన తన ప్రజలకు దర్శనమిచ్చి విమోచించెను
మన శత్రువు నుండి తప్పించి మనలను రక్షించెను
నీ బాధల బ్రతుకులో - యేసు జన్మిస్తే - ఇదియే సంతస క్రిస్మస్

## 4. వెలసింది గగనాన

వెలిసింది గగనాన ఓ వింత తార
నిలిచింది పశుశాలపై ఆ వింత తార
తెలిపింది యేసుక్రీస్తు యేతించి ఈ ధర
మనుజాతికే దొరికెను మార్గము పరమును చేర
Happy Christmas Merry Christmas Happy Christmas

1. చీకటిలో మరణంధకారములో ఉన్న వారికై
\- నీతి సూర్యుడు ఉదయించె
ఆ నీతి సూర్యుడు నీలో ఉదయిస్తే -
నీ చీకటంతయు నవ్వులమయం
ఆ దివ్యజ్యోతి నీలో ఉదయిస్తే -
నీ పాపమంతయు అవ్వును దూరం ॥Ha॥

2. ఆ తూర్పు జ్ఞానులు ఆ గొర్రెల కాపరులు
పరిశోధన మాని పరిశుద్ధుని చేరిరి
విలువైన కానుకలు అర్పించి యేసుకు -
ఆ రారాజును కీర్తించి పొగడిరి
హృదయమనే కానుక యేసుకు అర్పిస్తే -
ఆయన నీలోక ఉదయిస్తాడు

## 5. క్రిస్మస్ సంతస క్రిస్మస్

ప: కిస్మస్ సంతస క్రిస్మస్ నేడు క్రీస్తేసు జన్మించెను ॥2॥
పాటలు పాడి ఆరాధించి దేవుని ఘనపరచెదము

1. దావీదు పురములో నేడు రక్షకుడు మన కొరకు
పుట్టియున్నాడు ॥2॥
త్వరపడి వెళ్ళెదము యేసును చూచెదము
సంతోషముతో స్తుతించి పాడెదము ॥2॥

2. పొలములోని కాపరులతో ఆ దూత గాబ్రియేలు
వార్తను తెల్పెను
లోక రక్షకుడగు దేవుని గొర్రెపిల్లకు వారి గొర్రెలను
అర్పించి స్తుతించిరి

3. తూర్పు దేశములో వింత తారను చూచి జ్ఞానులు
పయనమైయిరి
బెత్లెహేము పురములో బాల యేసుని చూచి
విలువైన కానుకలను అర్పించి స్తుతించిరి

## 6. ఆశ్చర్యకరుడు

ప: ఆశ్చర్యకరుడు ఆలోచనకర్త బలవంతుడైన దేవుడా
నిత్యుడగు తండ్రి సమాధాన అధిపతి మనకై జన్మించెన్
విష్ యు హ్యాపీ క్రిస్మస్ మెర్రి మెర్రి క్రిస్మస్
హోసన్న హల్లెలూయా క్రిస్మస్ బాలునికి

1. ధరపై ఎన్నో ఆశ్చర్య కార్యములు చేయుటకు
దరిద్రుల దరిచేరి ధనవంతులుగా చేయుటకు
దొంగలనుమార్చి దయచూపినావు
ధవళ వస్త్రములు ధరింపజేసి ధన్యుని చేసావు॥విష్ యు॥

2. బలమైన దేవునిగా బందీలను విడిపించుటకు
బరువులను దించి భారములను తీర్చుటకు
భక్తిహీనులను భక్తులుగా చేయుటకు
బలహీన రోగులకు స్వస్థత నిచ్చుటకు

3. నిత్యుడగు తండ్రిగా నిరీక్షణను ఇచ్చుటకు
నీతి న్యాయములు నేర్పి నన్ను నీవు నడిపించుటకు
నీ నిత్య మార్గములో శాంతినిచ్చుటకు
నీతో నిరతం జీవించుటకు నిత్య జీవమియ్య అరుదెంచినావు ॥విష్ యు॥

## 7. యేసు రక్షకా ఇమ్మానుయేలు

ప: యేసు రక్షకా ఇమ్మానుయేలుగా పుట్టితివా
తోడు నీడగా అండ దండగా ఉండెదవా

అ.ప.: హల్లెలూయా ఆహా హల్లెలూయా

1. తల్లి గర్భం నుండి పాపిగా పుట్టితిని
పాడు లోకములో పాడైపోతిని
నన్ను రక్షించగా క్రిస్మస్‌లో పుట్టితివా॥2॥

2. సింహపు బోనులో దానియేలు పడవేయబడగా
అతనికి తోడైతివా ఇమ్మానుయేలుగా
నన్ను కాపాడుటకు క్రిస్మస్‌లో పుట్టితివా

3. అగ్ని గుండములో వారికి తోడైతివా
వారిని తప్పించితివి ఇమ్మానుయేలుగా
నన్ను తప్పించుటకు క్రిస్మస్‌లో పుట్టితివా

## 8. ఆశ్చర్యమైన ప్రేమ

ప : ఆశ్చర్యమైన ప్రేమ అది అంతము లేని ప్రేమా
దేవుని ప్రేమ క్రీస్తు యేసుని ప్రేమ

అ.ప. : ఆహా అద్భుత ప్రేమ ఆశ్చర్య ప్రేమ యేసు ప్రేమ

1. మహిమను వీడిన ప్రేమ మనిషిని చేరిన ప్రేమ
మరణమై లేచిన ప్రేమ - మార్పును ఇచ్చిన ప్రేమ
నాకు మార్పును యిచ్చిన ప్రేమ

2. బాధ్యతయైన ప్రేమ - భయమును బాపిన ప్రేమ
భారముల్ తీర్చిన ప్రేమ - భద్రత నిచ్చిన ప్రేమ
నాకు భద్రత నిచ్చిన ప్రేమ

3. మధురమైనది ప్రేమ - మరువలేనిది ప్రేమ
మార్గమై నడిచిన ప్రేమ - మహిమలో చేర్చును ప్రేమ
నన్ను మహిమకు చేర్చును ప్రేమ

## 9. యేసు జన్మించెను

ప: యేసు జన్మించెను - వెలుగు ఉదయించెను
పాపి కరుణ పొందెను-శాంతి మయలు వెళ్ళెను

అ.ప.: హ్యాపీ క్రిస్మస్ అండ్ మెర్రీ క్రిస్మస్

1. జీవపు వెలుగు యేసే- పాపపు చీకటిపోయె ॥2॥
ఈ వెలుగు పొంది మనమందరము
క్రిస్మస్ చేసెదము (2) పండుగ చేసెదము

2. యేసే సత్యము అనెను - నిత్యం మనలో ఉండును ।2॥
ఈ సత్యముతో కలిగి మనమందరము
క్రిస్మస్ చేసెదము (2) పండుగ చేసెదము

3. యేసే మార్గము ఈ ధరలో - ముక్తిని ఇచ్చును దివిలో
ఈ మార్గములో మనమందరము
క్రిస్మస్ చేసెదము (2) పండుగ చేసెదము

## 10. జీవాధిపతియైన

ప: జీవాధిపతియైన దేవుడు తన జీవము నిచ్చును మనకు
పొందగా రండి, బలమును పొంద -
శ్రీ యేసుని ఆరాధింతుము

1. దాహముగొన్న వారికి యేసే ఇచ్చును జీవజలము
తృప్తిగా త్రాగి జీవమును పొంది -
దేవుని ఆరాధించెదము ॥2॥

2. ఆకలిగొన్న వారికి యేసే ఇచ్చును జీవాహారము
తృప్తిగా భుజించి బలమును పొంది
దేవుని ఆరాధించెవ ॥2॥

4. ఆత్మతో సత్యముతో దేవదేవుని ఆరాధించెదము
రెట్టింపు ఆత్మపొంది పరిశుద్ధ జీవితంతో
యేసును ఆరాధించెదము

## 11. ఆరాధింతును యేసు

ప: ఆరాధింతుము నిన్ను యేసు
ఆత్మ సత్యముతోను-పాడి కొనియాడి కీర్తింతును
పూజించి ఘనపరతును

అ.ప.: హల్లెలూయా.....హల్లెలూయా॥2॥
నిన్నే ఆరాధింతును

1. కృపాసత్య దేవా సిలువలో మాకై బలియై
రక్తము చిందించినావు రక్షణ నిచ్చినావు ॥2॥

2. ఆశ్చర్యకరుడవైన దేవా ఆలోచనలిచ్చే ప్రభువా
బలవంతుడవైన దేవా నిత్యశాంతి నిచ్చే తండ్రి ॥2॥

3. మృత్యుంజయుడైన యేసు మహిమ ఘనతల దేవా
మట్టి ఘటములలో నీవు మహా దాత్మను ఉంచినావు

## 12. ఆశ్చర్యకరుడా

ప: ఆశ్చర్యకరుడా ఆలోచనకర్త బలవంతుడైన దేవుడా
నిత్యుడగు తండ్రి సమాధాన అధిపతి మనకై జన్మించెన్
విష్ యు హ్యాపీ క్రిస్మస్ మెర్రి మెర్రి క్రిస్మస్
హోసన్న హల్లెలూయా క్రిస్మస్ బాలునికి

1. ధరపై ఎన్నో ఆశ్చర్య కార్యములు చేయుటకు
దరిద్రుల దరిచేరి ధనవంతులుగా చేయుటకు
దొంగలనుమార్చి దయచూపినావు
ధవళ వస్త్రములు ధరింపజేసి ధన్యుని చేసావు॥విష్ యు॥

2. బలమైన దేవునిగా బందీలను విడిపించుటకు
బరువులను దించి భారములను తీర్చుటకు
భక్తిహీనులను భక్తులుగా చేయుటకు
బలహీన రోగులకు స్వస్థత నిచ్చుటకు

3. నిత్యుడగు తండ్రిగా నిరీక్షణను ఇచ్చుటకు
నీతి న్యాయములు నేర్పి నన్ను నీవు నడిపించుటకు
నీ నిత్య మార్గములో శాంతినిచ్చుటకు
నీతో నిరతం జీవించుటకు నిత్య జీవమియ్య అరుదెంచినావు ॥విష్ యు॥

## 13. యెహోవా నా కాపరి

ప: యెహోవా నా కాపరి పోషించే నా మేపరి
యేసయ్య నా ఊపిరి పరిశుద్ధాత్మే నా నేర్పరి

అ.ప.: నా కాపరి నా మేపరి నా ఊపిరి నా నేర్పరి

1. జీవవాక్యమైన పచ్చికతో నన్ను పోషించుచున్నాడు
శాంతికరమైన జీవజలముతో -
నా దాహం తీర్చుచున్నాడు

2.గాఢాంధకారపు శ్రమల లోయలో -
నన్ను నడిపించుచున్నాడు
ఏ అపాయము రాకుండ ఇమ్మానుయేలుగా తోడున్నాడు

3. బ్రతుకు దినములన్ని నీ కృపయే క్షేమమై నా వెంట వచ్చును
పరిశుద్ధాత్మ తైలముతో అభిషేకించి నన్ను బలపరచును

## 14. లెక్కించలేనయ్య

ప: లెక్కించ లేనయ్య నీ మేలులను
వేనోళ్ల కొనియాడెద నీ మహిమను

అ.ప.: హల్లెలూయా............. ఆమేన్

1. ఎన్నికలేని నాలో ఉన్న ప్రతి లోపమును చూచి
ఎనలేని నీ ప్రేమను చూపి నన్ను రక్షించినావు

2. గాఢాంధకారపు లోయలలో నేను సంచరించినను
నీ గాఢ ప్రేమను చూపి నన్ను ఆదరించినావు

3. నా కాళ్ళను లేడి కాళ్ళగాజేసి నన్ను బలపరచినావు
నీ ఆత్మను నాకిచ్చి - నన్ను స్థిరపరచినావు

## 15. నమ్మదగిన

ప: నమ్మదగినవాడు నా యేసు దేవుడు
నమ్ముకున్న యెడల యడబాయక నడుపును
అ.ప.: యేసుని నమ్మినవారలారా సిగ్గుపడక చింతించక
సాగిపోదుమా గమ్యము చేరుదుమా

1. జన్మనిచ్చిన నీ తల్లిదండ్రులైనను మాట మార్చుదురు
తోడు పుట్టిన నీవారందరు మారిపోవుదురు
మారనివాడు నా దేవుడు (2)
మారడు మాట మార్చడు (2)

2. నీకు విరోధముగా రూపించబడిన ఏ ఆయుధం వర్ధిల్లదు
నీ పైకి లేచు ఏ శత్రువైనను నిలువజాలదు
మారనివాడును నా రక్షకుడు (2)
మారడు మాట మార్చడు (2)

3. మారాను పోలిన చేదైనా స్థలములలో నేను వెళ్ళగా
మనోహరముగా పరిస్థితులను మార్చిన దేవ దేవుడు
మారనివాడు నా దేవుడ (2)
మారడు మాట మార్చడు (2)

## 16. మొరలాలించె

ప: మొరలాలించే మహిమోన్నతుడా
మదిని నెమ్మది నిచ్చే మహోఘనుడా ! ॥2॥
మమ్మును కరుణించవా నీ సన్నిధికి వచ్చితిమయ్యా

అ.ప.: కరుణగల యేసయ్య మా యేసయ్య
కరుణతో నింపుమయ్య నజరేయుడా

1. బ్రతుకు బహు భారముగా ఉన్నది
బాధలు బహుగా కృంగ చేయుచున్నవి ॥2॥
బలముకై నీ సన్నిధికి వచ్చితినయ్య-ఆశ తీర్చుమా యేసయ్య

2. బంధు స్నేహితులు నాకుండగా
ఎన్నో మారులు ఒంటరినై ఏడ్చితిని
నెమ్మదికై నీ సన్నిధికి వచ్చితినయ్య-ఆదరించుమా యేసయ్య

3. కటకట కరువు కష్టములు
కంటికి కునుకు కరువగుచున్నది
కరుణకై నీ సన్నిధికి వచ్చితినయ్య-కనికరించుమా యేసయ్య

## 17. నీ పాద సన్నిధికి

ప: నీ పాద సన్నిధికి వచ్చుచున్నాను
నా ప్రార్థన దయతో ఆలకించుమా

అ.ప.: విరిగి నలిగిన మనస్సుతో వేడుకొనుమా
పగిలిన హృదయంతో ప్రార్థించుమా

1. విరిగి నలిగిన దానిని కోరదు (ఈ) లోకము
దావీదు ప్రార్థించగా ఆత్మ రక్షణ నిచ్చితివి

2. ప్రార్థనయే ప్రభునకు పరిమళ దూపమగును
ప్రార్థనలు ప్రవాహముగా పారుచుండనీయుము

3. హిజ్కియా ప్రార్థించే కన్నీరు కార్చుచు
ఆయుష్షును పొడిగించి ఆరోగ్యమిచ్చితివి

## 18. ఏమని వివరించగలను

ప: ఏమని వివరించగలను నీ ప్రేమను యేసయ్య
ఏమని నే పాడగలను నీ కృపను యేసయ్య

అ.ప.: యేసయ్య నీ ప్రేమ ఎంతో గొప్పది
యేసయ్య నీ కృప ఎంతో గొప్పది ॥2॥

1. కలువరి యాగమునే లోక కళ్యాణముగా చేసినావు
సిలువలో నీ రక్తమునే పాప పరిహారముగా
కార్చినావు ॥2॥

2. మధుర ప్రేమను ఇలా నాకిచ్చుటకు మహిమను
విడిచినావు
పాపిని రక్షించుటకు భువికి అరుదెంచినావు ॥2॥



## 19. హితవత్సరం

ప : హితవత్సరం ప్రకటించెదం
ప్రభు యేసుని ఘనపరచెదం
సంతోషం సాక్ష్యమిచ్చెదం -
ఆనందంతో ఆరాధించెదం

1. ఆశ్చర్యకరుడవు ఆత్మాభిషేకాన్ని ఇచ్చావు
అద్భుతకరుడవు ఆత్మల భారము నిచ్చావు

2. ఆలోచకర్తవు అవకాశాలెన్నో ఇచ్చావు
ఆత్మ దీపము నీవై ఆరిన దివిటీలు వెలిగించావు

3. బలమైన దేవుడవు మా భారములను దించావు
బండగా కొండగా సదా అండగా నిలిచావు

4. నిత్యుడగు తండ్రిగా నిత్యశాంతిని ఇచ్చావు
నిరీక్షణకర్తవుగా నిత్యానందము నిచ్చావు

## 20. జీవంలోనికి రా

ప : జీవంలోనికి రా -
యేసు మార్గములోనికి రా
జీవంలోనికి రా -
యేసు సత్యములోనికి రా

అ.ప. యేసే మార్గము - యేసే సత్యము
యేసే జీవము - యేసే దైవము

1. పలువిధ మతములు మోక్ష మార్గములు కావు (2)
పరిశుద్ధ ప్రభువు తానే మార్గం అని చెప్పెను (2)

2. కలువరి మరణం - పాపహరణం నిచ్చు (2)
పరిశుద్ధ ప్రభువు తానే సత్యం అని చెప్పెను (2)

3. సిలువలో యాగం పాప ఋణమును తీర్చె (2)
పరిశుద్ధ ప్రభువు తానే జీవం అని చెప్పెను (2)

## 21.

యేసుక్రీస్తు అందరికీ ప్రభువు
ఆయనే లోకరక్షకుడు
ఆయనే రోగుల వైద్యుడు

1. పాపులను రక్షించ లోకానికి వచ్చినాడు
పాపములుపోవ రక్తం చిందించినాడు
ఇలాంటి దేవుడు ॥3॥ ఈ లోకాన్న కానరాడే ॥2॥
నమ్ముకొనుము ఈ యేసుని నీ దేవునిగా
2. రోగులను స్వస్థపర్చ లోకానికీవచ్చినాడు
రోగములు పోగొట్టి గాయములు పొందినాడు
ఇలాంటి దేవుడు ॥3॥ ఈ లోకాన్న కానరాడే ॥2॥
నమ్ముకొనుము ఈ యేసుని నీ దేవునిగా
3. బలహీనులను బలపర్చి లోకానికొచ్చినాడు
బలవంతులుగా చేయుటకు ఆత్మను ఇచ్చినాడు
ఇలాంటి దేవుడు ॥3॥ ఈ లోకాన్న కానరాడే ॥2॥
నమ్ముకొనుము ఈ యేసుని నీ దేవునిగా
4. పరమునకు కొనిపోవ రానైయున్నాడు
పరలోక స్వాస్థ్యమును పంచనైయున్నాడు
ఇలాంటి దేవుడు ॥3॥ ఈ లోకాన్న కానరాడే ॥2॥
నమ్ముకొనుము ఈ యేసుని నీ దేవునిగా

## 22. కృపా కృపా

కృపా కృపా శాశ్వత కృపా
కృపా కృపా నా యేసుని కృపా
హల్లేలూయా కృపామయుడా స్తుతిస్తోత్రములు -
ఘనదేవా..కృపా..శాశ్వత కృపా..ఇది నా యేసుని కృపా

1) గర్భములో పడినప్పడే నీ కన్ను నన్ను చూచె
తల్లి ఒడిలో పరుండినప్పడే నీ చేయి నన్ను తాకే॥2॥
ఆహా ఏమి అద్భుత ప్రేమ కృపామయుడా నిన్ను ఆరాధించెద
ఏమి అద్భుతప్రేమ కృపామయుడా ఆరాధించెద॥2॥

2) పాపంలో నేనున్నప్పడే నా గాయములు నీవు పొందితివే
గతి లేక నేనున్నప్పడే నా రోగములు నీవు సహించితివే
ఏమి అద్భుత ప్రేమ ఆదరణకర్త ఆరాధించెద

3) దారి తప్పి నేనున్నప్పడు నాకు మార్గమైతివే
దారికానక నేనున్నప్పడు నాకు గమ్యమైతివే
ఏమి అద్భుత ప్రేమ నిరీక్షణకర్త ఆరాధించెద

## 23. జయరాజు యేసు

ప : యేసు రాజా రాజుల రాజా ॥2॥
రాజ్యమేల రానైయున్నావా ఆ...ఆ...
రాజ్యమేల రానైయున్నావా... ॥యేసు॥

చ: మేఘాల మీద రానైయున్నావు ॥2॥
మేఘాలపైఆ...ఆ... మేఘాలపై మమ్ముకొనిపోనున్నావు
మమ్ముకొనిపోనున్నావు॥3॥
రాజ్యమేల రానైయున్నావా ఆ...ఆ...॥2॥ ॥యేసు॥

చ: మహిమతో భూవికి రానైయున్నావు ॥2॥
మహిమ లోనికి ఆ...ఆ... మహిమలోనికి
మమ్ముకొనిపోనున్నావు
మమ్ముకొనిపోనున్నావు ॥3॥
రాజ్యమేల రానైయున్నావా ఆ...ఆ... ॥2॥ ॥యేసు॥

## 24. మహిమ ఘనతకు

ప. : మహిమ ఘనతకు అర్హుడా నిన్నే ఆరాధించెద (ను)
అందుకో ఈ స్తుతులు దీవించుమా ఆశీర్వదించుమా

అ.ప. : ఆరాధన స్తుతి ఆరాధన త్రియేక దైవమా ఆరాధన

1. అద్వితీయ దేవుడా ఆది సంభుతుడా
ఆరాధ్య దైవమా ఆశీర్వాదపు దాత

2. ఆశ్చర్యకరుడా ఆలోచనకర్త
బలమైన దేవుడా నిత్య సమాధానకర్త

3. ఆశ్రయ దుర్గమా మా (ఆదరించే దేవుడా) ఆదరణకర్త
అల్ఫా ఓ మేగయు ఆది అంతముల్ నీవు

4. మహిమగల దేవుడా మంగళము నీకే
మార్పును పొందెదను మహిమలో నీతో ఉందును

## 25. కొనియాడి కీర్తించెద

ప. : కొనియాడి కీర్తించెద కరుణగల దేవా
కలువరి నాధుడా క్రీస్తేసు ప్రభువా

అ.ప.:హల్లెలూయా...హల్లెలూయా...హల్లెలూయా..

1. కలువరిలో కార్చినట్టి పరిశుద్ధ రక్తం ॥2॥
కలుషములను కడిగినట్టి యేస్సయ్య రక్తం ॥2॥

2. కన్నీటిలో కష్టాలలో ఆదరించు నామం ॥2॥
కరుణను చూపి కనాను చేర్చును శ్రీ యేసునామం

3. కరువులో ఇరుకులో పోషించు తండ్రి
ఎల్‌షాదాయి తన రెక్కలపై నిన్ను మోయువాడు

## 26. ప్రభు యేసు నామం

ప : ప్రభు యేసు నామం - ఘనమైన నామము
ఆహా ఎంతో ఆనందం నాకెంతో సంతోషం

1. పాపిని విడిపించును - యేసుని నామం
పరిశుద్ధునిగా మార్చును - యేసుని నామం ॥4॥

2. రోగిని బాగుచేయును - యేసుని నామం
ఆదరించి నడుపును-యేసుని నామం ॥4॥

3. పరిశుద్ధాత్మను యిచ్చును - యేసుని నామం
బలపర్చి నడుపును - యేసుని నామం ॥4॥

4. పరలోకము చేర్చును - యేసుని నామం
పరమానందం ఇచ్చును-యేసుని నామం ॥4॥

## 27. ప్రభువా నీవు

ప: ప్రభువా నీవు మహాత్యము గలవాడవు ॥2॥
ఆశ్చర్య కార్యములు చేయువాడవు ॥2॥
నీవే అద్వితీయ దేవుడవు
నీ వంటివారు లేరు ఇలలో
హల్లెలూయా స్తుతి ఘనత మహిమలు చెల్లును ఎల్లప్పుడు

1. వేల్పులలో నీ వంటివారులేరు
నీ కార్యములకు సాటియైనవిలేవు
నీ సన్నిధిని సాగిలపడి
నీ నామమును ఘనపరతును

2. నీవు దయాదక్షిణ్యములుగల దేవుడవు
దీర్ఘశాంతుడవు కృపాసత్య సంపూర్ణుడవు
నీ సేవకునికి బలము అనుగ్రహించుచున్నావు
నాకు సహాయుడవై నన్ను దర్శించుచున్నావు

3. నా యెడల చూపిన కృప అధికమైనది
పాతాళపు అగాధము నుండి తప్పించినావు
నా పూర్ణ హృదయంతో స్తుతి చెల్లించుచున్నాను
నీ నామమును నిత్యము మహిమ పరచెదను

## 28. ఆరాధింతును

ఆరాధింతును ఆత్మస్వరూపుడా
అనుదినము స్తుతింతు ఆత్మనాథుడా
యేసయ్యా...ఆ...ఆ...యేసయ్య

1. అబ్రాహాము నిన్నుమ్రొక్కి ఇస్సాకును అర్పించెను
ఇస్సాకు బలిపీఠముపై (2)
విధేయుడై తలవంచెను (2)
యేసయ్యా...ఆ...ఆ...యేసయ్య

2. యాకోబు నినుచూచి యోసేపును పంపించెను
ఐగుప్తు నుండి ఇశ్రాయేలై (2)
మహా సైన్యమై తిరిగొచ్చెను (2)
యేసయ్యా...ఆ...ఆ...యేసయ్య

## 29. స్తుతిగానము

స్తుతి గానము చేయుదము ప్రభుయేసుని
స్తోత్రించి పాడెదము ఘన యేసుని
హల్లేలూయా హల్లేలూయా

1) గత కాలమంతా కాచితివి కనుపాపవలె
గతి మార్చితివి - కన్న తండ్రివలె
గూఢమైన నీ గాఢ ప్రేమకై స్తుతించెద నీ బిడ్డవలె

2) నీ రక్తమంతా కార్చితివి నా రక్షకుడవైతివి
పలు గాయములు పొంది నా వైద్యుడవైతివి
రక్షణ పాత్రను చేత బూని స్తుతించెద విశ్వాసివలె

3) రాజ్యమేల రానైయున్నావు రాజులరాజుగా
రాజులైన యాజకులుగా మమ్మును చేసితివి
రానైయున్న ఓయేసు రాజా స్తుతించెదను రాజువలె

## 30. ఆదరించే దేవుడవు

ప. : ఆదరించే దేవుడవు-అనాధులుగా విడువవు
అద్దరికి చేర్చెదవు - ఆనందము నిచ్చెదవు

అ.ప. : ఆదరణ ఆనందము యేసు ప్రభులో ఉన్నవి

1. తల్లిదండ్రులు నిన్ను విడిచినను -
సతీసుతులు మరచినను
బంధుస్నేహితులురాకున్ననుప్రభువేనిన్ను చేరదీయును

2. ఆత్మీయులు అవమానించినను ఇరుగు పొరుగు వేధించినను
మారని వాగ్దానముల్ నీకుండగా ప్రభువే నిన్ను ఆదరించును

3. వ్యాధి రోగములు బాధించుచుండగా
వైద్యులు తిప్పలు పెట్టుచుండగా
నీవారే నిన్ను వెలివేయగా (ప్రభువే కృప నీకిచ్చును)
యెహోవా రాఫా స్వస్థపరచును

## 31. రండి రారండి

ప. : రండి రారండి యేసుని సన్నిధికి వేగరమే

అ.ప. : సంతోషముతో గంతులు వేయుచు -
ఆనందంతో నాట్యమాడును

1. రండి కృతజ్ఞత స్తోత్రములతో
రారాజు యేసు పాద సన్నిధికి
రక్షణ పాత్రను చేబూని ఆరాధించెదము

2. పదితంతుల స్వరమండలములతో
గంభీర ధ్వనిగల సితారాలతో
పాటలు పాడి ఘనపర్చి ఆరాధించెదము

3. దశమ భాగముల్ స్వేచ్ఛార్పణలతో
దేవాధి దేవుని ఘన సన్నిధికి
సజీవయాగముగా అర్పించి ఆరాధించెను

## 32. పరలోకము

ప. :పరలోకము నా ప్రభువు సిద్ధపరచిన లోకం
వెళ్ళెదన్ అచ్చటికి నిత్యం ప్రభువులో ఉండెదన్

అ.ప. : ఆహా హల్లెలూయా...అది ఎంత భాగ్యం
నాకెంతో ఆనందం

1. దుఃఖ బాధలు అచ్చట లేవు -
ఆకలి దప్పులు మరి లేవు
ప్రభువే అచ్చట వారితో ఉండును -
ఆయనే వారికి జీవమై ఉండును

2. రాత్రి పగలు అచ్చటలేవు -
సూర్యచంద్రులు మరిలేవు
ప్రభువే అచ్చట వారితో ఉండును -
ఆయనే వారికి వెలుగైయుండును

3. రత్నవజ్ర గోమేధికముల్ బంగారు వీధులలో నీవు
ప్రభువే నీతో నిత్యం ఉండును -
ఆయన నీకు రక్షణయై ఉండును